



HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

బుధవారం 31-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# వైకుంఠనాథుడి వైభోగం



### తిరు వీధుల్లో స్వర్ణ రథోత్సవ వైభవం

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా దర్శించుకున్నారు. పది రోజుల పాటు కొనసాగే ఈ దర్శన భాగ్యం.. మంగళవారం గోవిందనామ స్మరణల మధ్య ప్రారంభమైంది. సోమవారం అర్ధరాత్రి దాటాక 12.05 గంటలకు తితిదే అధికారులు, అర్చకులు శ్రీవారి ఆలయం తెరచి, మూలమూర్తికి ధనుర్మాస కైంకర్యాలు పూర్తిచేశారు. అనంతరం వీవీఐపీలు, వీఐపీలకు వైకుంఠ ద్వారం మీదుగా దర్శనాలు ప్రారంభించారు.


# హాస్టల్‌లో విద్యార్థిని కొట్టిన ఘటనపై వార్డెన్ సస్పెండ్

- ఎస్సి హాస్టల్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- విద్యార్థుల తో ముఖాముఖీ
- బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వార్డెన్ సస్పెండ్, క్రిమినల్ కేసు నమోదు





# అన్ని రోగాలకు మూలం భవరోగం- బ్రహ్మర్షి పత్రీజీ



6లో

# అన్ని రోగాలకు మూలం భవరోగం- బ్రహ్మర్షి పత్రీజీ





**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్) :** ధ్యానం సర్వరోగనివారిణి, ధ్యానం సకలభోగకారిణి, ధ్యానం సత్యజ్ఞాన ప్రసాదిని అని బ్రహ్మర్షి పత్రీజీ తెలిపారు. అన్నిరోగాలకు మూలం భవరోగమని స్పష్టం చేసారు. నాకు దేహం కావాలి.. నేను బతకాలి అనే రోగం భవరోగమన్నారు. ఈ భవరోగంతోనే మిగతా రోగాలు వస్తాయని, దీనిని విడిచిపెడితేనే ముక్తి. నిర్వాణం, పరమపదసోపానం పొందుతామని తెలిపారు. తాను ఆత్మపదార్థాన్ని అన్న విషయం ఎప్పుడైతే తెలుసుకుంటాడో భవరోగం మాయమవుతుందని స్పష్టం చేసారు. మరో సందేశంలో నాలుగు రకాల ఆలోచన విధానాలైన వినాశకరమైన ఆలోచనలు, వ్యతిరేక ఆలోచనలు, సానుకూల ఆలోచనలు, అద్భుత ఆలోచనల గురించి వివరించారు. కొత్తగా స్కూటీ కొన్న వ్యక్తి నేను కిందపడుతానేమో అనే భయపడతే నిజంగానే యాక్సిడెంట్ జరుగుతోందని, దానిని వినాశకర ఆలోచనలంటారని, కింద పడుతానో లేదో అనే ఆలోచిస్తే వ్యతిరేక ఆలోచనలని, సురక్షితంగా వెళ్లి వస్తా అనే ఆలోచిస్తే సానుకూల ఆలోచనలను తెలిపారు. అయితే నేను 30 నిమిషాల్లో సురక్షితంగా వెళ్లి తిరిగి వస్తా అనే లక్ష్యం పెట్టుకుంటే అద్భుత ఆలోచనలను వివరించారు. ఎలాంటి ఆలోచనలను విడుదల చేస్తామో అదే జరుగుతోందని, మన జీవితం మారాలంటే ఆలోచన విధానం మారాలని సూచించారు. పీఎస్ఎస్ఎం ప్రాజెక్ట్ లో భాగంగా నంద్యాల జిల్లా మంగనపల్లిలో గల సదానంద గురూ ఆశ్రమం నందవరం ఏవీని ప్రదర్శించారు. 2017 సంవత్సరంలో ఈ ఆశ్రమంలో సద్గురు సదానంద నిత్య అన్నదాత సేవా ట్రస్ట్ ఏర్పాటైనట్లు బ్రహ్మణరత్న మారం శివప్రసాద్ తెలిపారు. 1998 సంవత్సరంలో ఆశ్రమంలో గురుపౌర్ణమి ఉత్సవాలు, సద్గురు సదానందయోగి వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. సదానందయోగి సమాధి మందిరం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు తెరిచివుంటుందని తెలిపారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం బ్రహ్మణపల్లిలో గల శ్రీ ఓంకారేశ్వర అష్టాదశ పిరమిడ్ ధ్యాన శక్తి మహా క్షేత్రం ఏవీని ప్రదర్శించారు. ఈ పిరమిడ్ గురించి ట్రస్ట్ సభ్యులు వివరించారు. ఓంకారేశ్వర అష్టాదశ పిరమిడ్ ధ్యాన శక్తి మహా క్షేత్రంలో మౌనధ్యాన కార్యక్రమాలు అధికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నిత్యాన్నదాన ట్రస్ట్ ఏర్పాటు చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

**ధ్యానం చేస్తే సరైన జీవనవిధానం తెలుస్తుంది: పీఎస్ఎస్ఎం నేషనల్ కోఆర్డినేటర్ మాధవి**

బ్రహ్మర్షి పత్రీజీ ధ్యానులు పాటించాల్సిన 18 ఆదర్శసూత్రాలు, 13 వ్యక్తి గత సూచనలు, ఆరు లక్ష్యాలను రూపొందించారని పీఎస్ఎస్ఎం నేషనల్ కోఆర్డినేటర్ మాధవి తెలిపారు. ప్రతి పిరమిడ్ మాస్టర్ వీటిని ఆచరిస్తున్నారా లేదా అనేది చెక్ చేసుకోవాలని సూచించారు. ధ్యానం చేస్తే సరైన జీవనవిధానం తెలుస్తుందన్నారు. ధ్యానం ద్వారా జీవిత లక్ష్యం తెలుసుకోవాలన్నారు. ప్రతి పిరమిడ్ మాస్టర్ రోజు మూడు గంటలు ధ్యానం, ఒక గంట స్వాధ్యాయం, సేవాతత్పురులతో సజ్జన సాంగత్యం చేసి వారికి ధ్యానం నేర్పించాలని సూచించారు. ఎవరితే ఎక్కువ కష్టాలు, అవమానాలను భరిస్తారో వారే జ్ఞానోదయమైన మాస్టర్స్ అని తెలిపారు. ధ్యానంతో మనుసు శూన్యమవుతుందని వివరించారు. ఎప్పుడు వర్తమానంలోనే జీవించాలని, మనసులో ఎలాంటి సంశయాలను పెట్టుకోకూడదని సూచించారు.



## నేటి అర్ధరాత్రి వరకు మెట్రో రైళ్లు

హైదరాబాద్: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నగరంలో బుధవారం అర్ధరాత్రి వరకు మెట్రో రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి, సాధారణంగా ప్రతిరోజూ రాత్రి 11 గంటలకు ప్రారంభ స్టేషన్ల నుంచి చివరి సర్వీసు బయలుదేరుతుంది. కొత్త సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకొని ప్రారంభ స్టేషన్ల నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటి గంటకు చివరి మెట్రో రైళ్లు బయలుదేరనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే వివిధ మార్గాల్లో ఎంఎంటీఎస్ రైళ్లను కూడా నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్, నాంపల్లి, ఫలక్‌నుమా, లింగంపల్లి తదితర స్టేషన్ల నుంచి ప్రయాణికుల డిమాండ్, రద్దీకి అనుగుణంగా ఎంఎంటీఎస్ రైళ్లు బుధవారం రాత్రి ఆలస్యంగా నడవనున్నాయని ఆయన పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థిని దుర్మరణం




రంగారెడ్డి జిల్లా: పరీక్షలు రాసేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వీరిలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా మిగిలిన ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్‌లోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనలియర్ చదువుతున్న గణేశ్‌తో కలిసి బండల హంసలేఖ (22), దీప్తి అనే ఇద్దరు విద్యార్థులు పిగ్లీపూర్ గ్రామంలోని అన్నమాచార్య కళాశాలలో పరీక్ష రాసేందుకు బైక్‌పై వెళ్తున్నారు. బ్రిలియంట్ కమాన్ నుంచి ముకుంద డెయిరీ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో హంసలేఖ, దీప్తి కిందపడగా, ఇదే సమయంలో వెనక నుంచి వచ్చిన లారీ వెనుక చక్రాల కింద పడిన హంసలేక అక్కడికక్కడే చనిపోయింది. దీప్తికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గణేశ్‌కు సైతం గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా నృత్య ప్రదర్శన

**నాట్యగురువు తిరుపతి స్వామివారి శిష్య బృందం భక్తులను అలరించింది.**

**కోదాడ డిసెంబర్ 30 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ :ముక్కోటి ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామివారి ఉత్తరద్వార దర్శనం సందర్భంగా శ్రీ తన్వి నటరాజ్ నృత్య పాఠశాల నిర్వాహకులు నాట్యగురువు తిరుపతి స్వామి వారి విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన భక్తులను ఎంతగానో అలరించింది.ప్రత్యేక ప్రదర్శనలతో పాటు "అన్నమయ భక్త రామదాసు కీర్తనలు" ప్రదర్శించారు. అలాగే, స్వామివారి అలంకారాలతో అలంకరించబడిన పిల్లలు చేసిన ప్రదర్శనలు భక్తుల హృదయాలను గెలుచుకున్నాయి, ఇది వారి చప్పట్ల నుండి స్పష్టంగా తెలుస్తుంది. ఆలయ చైర్మన్, ఈఓ, పూజారి ఇంత అద్భుతమైన ప్రదర్శనలు నిర్వహించినందుకు నాట్యగురు తిరుపతి స్వామికి కృతజ్ఞతలు తెలియజేసారు . పిల్లలను మరియు నాట్యగురువుని సన్మానించి అభినందించారు.ప్రదర్శించిన చిన్నారులు, అక్షయ ,తన్వి , వాణి ,హాసిని ,ఉద్విత ,దార్మిక, రక్షిత,హర్షిత ,శ్రేష్ఠ, కుసుమ ,శ్లోక ,నాగనిత్యశ్రీ ,యువాన్ష, లౌక్య ,తీర్, మనోజ్ఞ కార్యక్రమంలో భక్తులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ శాఖ తరపున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**పెద్దపల్లి జిల్లా రామగుండం కమిషనరేట్ క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 30 న్యూస్ :** డిసెంబర్ 31వ తేదీ రాత్రి 10.00 గంటల నుండి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించబడుతుంది. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి, బైండ్‌ఓవర్ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలు డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలకు దూరంగా ఉండాలని పలు సూచనలు చేస్తూ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, షీ టీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో కలిసి ప్రమాదాల నివారణ, అక్రమ సిట్టింగులు, బహిరంగంగా మద్యం సేవించడం, గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధించడం వంటి సంఘటనలను అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణతో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించబడుతుంది. ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలను అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు పొందాలి. కార్యక్రమాల్లో అశ్లీల నృత్యాలకు అనుమతి ఉండదని, అలాగే వేడుకల ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు, సెక్యూరిటీ సిబ్బంది నియామకం తప్పనిసరి అని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్కెస్ట్రా, డీజేలు, మైకుల వినియోగం, బాణసంచా పూర్తిగా నిషేధించబడింది. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. దుకాణాలు, వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లు ప్రభుత్వము అనుమతించిన సమయపాలనను తప్పనిసరిగా పాటించాలి. డిసెంబర్ 31 రాత్రి 10.00 గంటల నుండి



నిర్వహించే స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్‌లో మద్యం సేవించి నిర్లక్ష్యంగా, వేగంగా వాహనాలు నడిపిన వారిని అదుపులోకి తీసుకొని వాహనాలు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం, బైండ్‌ఓవర్ వంటి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.ద ముఖ్యంగా యువతపై ఏదైనా కేసు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు, విదేశీ ప్రయాణాల కోసం వీసాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. యువత మద్యం సేవించకుండా జాగ్రత్త వహించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వేడుకల సందర్భంగా ఎలాంటి అపశ్రుతులు జరగకుండా వాహన తనిఖీలు, పెట్రోలింగ్, పికెట్స్, మఫ్టీ టీమ్స్, ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు వంటి ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, కుటుంబ సమేతంగా తమ ఇళ్లలో సంతోషంగా, చట్టబద్ధంగా నిర్వహించుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సర్వేల్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కన్వీనర్ గా నలపరాజు స్వామి



**నారాయణపురం, డిసెంబర్ 30(క్రైమ్ మిర్రర్):** నారాయణపురం మండలం సర్వేల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా మండల పార్టీ అధ్యక్షులు నర్రి నరసింహ హాజరై ఈ నెలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి నలపరాజు స్వామి ఓటమికి గల కారణాలను సమీక్షించి, ముఖ్యుల, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను తీసుకున్నారు. సర్వేల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఉన్న వీరమల్ల జంగయ్య స్వయంగా పదవి నుండి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో గ్రామంలో నూతన కమిటీకి పూర్తి సహకారం అందిస్తానని పార్టీ సంస్థగత నిర్మాణానికి కలిసికట్టుగా పనిచేస్తానని వారు తెలిపారు. మునుగోడు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం సర్వేల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కన్వీనర్ గా నలపరాజు స్వామిని నియమిస్తున్నట్టు మండల అధ్యక్షులు నర్రి నరసింహ నియామక పత్రం అందజేశారు. భవిష్యత్తులో గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలన్ని కన్వీనర్ ఆధ్వర్యంలోనే జరుగుతాయని పార్టీని సంస్థగత నిర్మాణం, పార్టీ బలోపేతం కోసం కలిసికట్టుగా సమిష్టిగా పనిచేయాలని తెలిపారు.నూతనంగా కన్వీనర్ గా నియామకమైన నలపరాజు స్వామి మాట్లాడుతూ నాపై నమ్మకంతో గ్రామ పార్టీ బాధ్యతలు అప్పజెప్పినందుకు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్ మీ భద్రత ప్రయాణికుల భద్రత-మన అందరి బాధ్యత : ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి

**పెద్దపల్లి జిల్లా రామగుండం కమిషనరేట్ క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 30 న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా గోదావరిఖని%-×% టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నియమాల పాటింపు, సురక్షిత ప్రయాణం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అలాగే వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ప్రయాణికుల భద్రతకు ఆటో డ్రైవర్ల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్ బాధ్యతాయుతంగా వాహనం నడిపితే అనేక రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఆటోలో తమ కుటుంబ సభ్యులు, తల్లిదండ్రుల ఫోటోలు ఉంచుకోవాలని సూచిస్తూ, మద్యం సేవించి వాహనం నడిపినప్పుడు లేదా తప్పులు చేసినప్పుడు ఆ ఫోటోలను చూసి కుటుంబ భవిష్యత్తును గుర్తు చేసుకుని బాధ్యతగా వ్యవహరిస్తారని అన్నారు. మీరు చేసే చిన్న తప్పు వల్ల కూడా కుటుంబం రోడ్డుపాలయ్యే పరిస్థితి రావచ్చనే అవగాహన కలిగి ఎలాంటి తప్పులు చేయకుండా ఉండాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. కొంతమంది ఆటో డ్రైవర్ల తప్పు ప్రవర్తన వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తోందని, అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఆటోకు సంబంధించిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, ప్రతి డ్రైవర్ వద్ద చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని స్పష్టం చేశారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ వర్తించాలంటే తప్పనిసరిగా లైసెన్స్ ఉండాల్సి ఉంటుందని, అందరూ అవసరమైన అన్ని పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.



## 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేత

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబసభ్యులు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రానికి చెందిన నడిపల్లి శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ సంప్రదించగా సీఎం సహాయనిధి నుండి వెనువెంటనే 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారు..మంగళవారం యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి,పందుల నరసింహ, మిరియాల వెంకటేశ్వర్లు,జిట్టగోని యాదయ్య,సాగర్ల లింగస్వామి, ఎండి అన్వర్ లతో కలిసి బాధితుడు నడిపల్లి శ్రీనివాస్ కు ఎల్ఓసి అందజేశారు. నడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అపద సమయంలో ఆదుకున్న ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి రుణపడి వుంటామని అన్నారు. చిలువేరు సుదర్శన్.పందుల మల్లేష్,జిట్టగోని రాజు,దుబ్బ రవి,దుబ్బ ప్రభాకర్,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# పెద్దాపూర్ గ్రామానికి తన వంతు సాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి: జె కె శేఖర్ యాదవ్



**పెద్దపల్లి జిల్లా జూలపల్లి క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 30 న్యూస్ :** జూలపల్లి మండలం పెద్దాపూర్ మాజీ సర్పంచ్ కంకణాల భారతి - జ్యోతిబసు విజ్ఞప్తి మేరకు పెద్దాపూర్ గ్రామానికి బాడీ ఫ్రీజర్ రిపేరు ఖర్చులకు ? 33,000 వేల రూపాయలు అవుతుందని %దీజీవీ% రాష్ట్ర నాయకులు, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర నాయకులు జె కె శేఖర్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన బాడీ ఫ్రీజర్ రిపేరు చేయించి మంగళవారం గ్రామ పంచాయితి నూతన పాలకవర్గం సర్పంచ్ తొగరు శ్రీనివాస్, ఉప సర్పంచ్ జెల్ల కనకయ్య, వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్ , బైరా ఎల్లవ్వ-ఎల్లయ్య, కల్లెపల్లి పోచాలు, కల్లే పెల్లి స్వామి, కల్లేపల్లి ఉమేందర్ , %వీణ%.షాహిని బేగం - ఫారుక్ లకు అందజేశారు. ఈ సందర్భంగా పెద్దాపూర్ గ్రామంలో జె కె శేఖర్ యాదవ్ ఆయన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ... పెద్దాపూర్ గ్రామానికి తన వంతు సాయ, సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని, అలాగే గ్రామంలో నూతన పాలకవర్గం, అందరూ కలిసి గ్రామ అభివృద్ధికి తోడ్పాలని సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు జెల్ల మహేష్ యాదవ్, కంకణాల జ్యోతిబసు, గుండు చంద్రమౌళి అల్లాడి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ఆదివరహాస్వామిని దర్శించుకున్న జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొంకన రవి

**పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్, క్రైమ్ మిర్రర్.డిసెంబర్ 30:** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది.ఈ విశేష పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొంకనరవి కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయానికి వచ్చిన అతిథులను టెంపుల్ ఈవోతో పాటు %ఆ% కొట్టె ప్రసాద్.కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఆత్మీయంగా స్వాగతించారు.ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా తీర్థ%-%ప్రసాదాలు అందజేసి స్వామివారి ఆశీస్సులు ప్రసాదించారు.

## ఎన్కౌంటర్లు నిలిపివేయాలి : మిరియాల వెంకటేశ్వర్లు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ఎన్కౌంటర్లు చేయడం ప్రభుత్వ హత్యలు అని మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మిరియాల వెంకటేశ్వర్లు అన్నారు..ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ..భారతదేశంలో ఖనిజ సంపద ను ,కార్మిక వర్గాలకు రైతాంగానికి దోపిడీకి గురయ్యే వర్గానికి అండగా ఉంటున్న మావోయిస్టులను దొంగచాటు దెబ్బ తీస్తున్నారని మండిపడ్డారు..భారతదేశంలో ఖనిజ సంపదను దోచుకొనుటకు ప్రజలకు అండగా వుండే మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్లు చేసి చంపుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు.70 శాతం మంది ప్రజలకు సానుభూతిగా నిలిచారని గుర్తుకు తెచ్చారు.. ప్రజల కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడుతున్న వారిపై కాల్పులు జరపకుండా చట్టపరమైన కేసులు పెట్టాలి కానీ, ఎన్కౌంటర్ చేయొద్దని, ఎన్కౌంటర్లు చేయడం ప్రభుత్వ హత్యలుగా ప్రజలు భావిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం, ఎన్కౌంటర్లు నిలిపివేయాలని కోరారు..



## రాష్ట్రంలో నయవంచకపాలన

**రాజాపేట, డిసెంబర్ 30(క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ నయవంచకపాలన అందిస్తుందని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజాపేట లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భారతదేశంలోనే అక్షయపాత్ర పోషించిందని తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రం ఆత్మహత్యల తెలంగాణగా దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ రైతులకు అరిగోస పెట్టుతుండడంతో ఎంతోమంది రైతులు ఆత్మబలి దానాలకు పాల్పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ రెండేళ్ల పాలనలో ఇప్పటికీ 1200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. కేసీఆర్ అందించిన జన రంజక పాలనతో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ దిశగా ప్రయాణించిందని, అలాంటి తెలంగాణను నేటి చేతకాని పాలకులతో అభివృద్ధిలో ఆమడ దూరంలో నిలిచిందన్నారు. రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారుల బంగారు తెలంగాణ కల కలగానే మిగిలిపోయే రోజులు దాపురించాయన్నారు. నాటి సమైక్యాంధ్ర పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎలాంటి వివక్షకు గురైందో, నేడు రేవంత్ సర్కార్ లో సైతం అలాగే వివక్షకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ప్రణాళిక బద్ధంగా ముందడుగు వేశారని, నిరంతరం రైతు శ్రేయస్సు కోసం పరితపించిన రైతు బాంధవుడని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రాగానే మొదటగా రైతు భరోసా ఎగ్గొట్టడమే కాకుండా, యాసంగిలో వరి నాట్లు పూర్తవుతున్న దశలో రైతు భరోసా అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రాజాపేటకు సాగు నిరందించేందుకు మంజూరైన డిస్ట్రిబ్యూటరీ కాలువ పనులను వెంటనే చేపట్టాలని, అదేవిధంగా కాల్వపల్లి బ్రిడ్జి నిర్మాణం సైతం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే గెలిచిన ఆరు నెలల్లోపు రాజాపేటకు సాగు అందిస్తామని చెప్పి రెండేళ్లు గడుస్తున్న ఇంతవరకు తట్టెడు మట్టి తీసిన దాఖలాలు లేవన్నారు.

## పేద కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచిన హెల్పింగ్ హ్యాండ్స్

**పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ /గుండారం, క్రైమ్ మిర్రర్.డిసెంబర్ 30: న్యూస్:** గుండారం గ్రామానికి చెందిన గౌడ సంఘం పెద్దమనిషి వడ్లకొండ పెద్ద మల్లయ్య గౌడ్ మృతి పేద కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. 29-12-2025 రాత్రి 10 గంటల 30 నిమిషాలకు ఆయన కన్నుమూయగా, తీవ్ర పేదరికం కారణంగా చివరి దహన సంస్కారాలకు కూడా అవసరమైన ఆర్థిక సాయం లేక కుటుంబం అశక్త స్థితిలో నిలిచింది. ఈ విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ గౌడ్ వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటారు. దహన సంస్కారాల నిర్వహణ కోసం రూ.20,000 నగదు సాయం అందించడమే కాకుండా, రైస్ బ్యాగులు, నిత్యావసర సరుకులు అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఇకపై కూడా కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తామని హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు భరోసా ఇచ్చారు. ఈ సహాయక కార్యక్రమంలో గీసగోని శ్రీనివాస్, గరిగంటి విష్ణు, మచ్చ గణేష్, వడ్లకొండ అభిరామ్, వడ్లకొండ శంకర్‌తో పాటు హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.



## విద్యార్థుల మధ్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ పెద్దపల్లి జిల్లా

**కమాన్‌పూర్, క్రైమ్.మిర్రర్.డిసెంబర్ 30:** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ స్కూల్లో నూతన సంవత్సర క్యాలెండర్‌ను కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఆవిష్కరించారు. సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో క్రమశిక్షణ, ప్రణాళికాబద్ధమైన జీవనశైలిని అలవర్చుకునేందుకు ఇలాంటి క్యాలెండర్లు ఉపయుక్తమని తెలిపారు. విద్యాభివృద్ధికి గ్రామ పంచాయతీ తరఫున అవసరమైన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆపిల్ కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి,వార్డు సభ్యులు మెరుగు కుమార్,మల్యాల మహేష్ గౌడ్, దాసరి లడ్డు తోట సారయ్య గౌడ్‌ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## ముక్కోటి ఏకాదశి సందర్భంగా మత్స్యాద్రిలో ప్రత్యేక పూజలు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ముక్కోటి వైకుంట ఏకాదశి సందర్భంగా శ్రీ స్వామి వారి దర్శనార్ధం భక్తులు తెల్లవారు జాము నుండి తండోపతండాలుగా తరలివచ్చారు. ఆలయంలో అన్ని పూలతో అలంకరణ చేయగా,శ్రీస్వామివారిని అర్చకులు వేదపండితులు అలంకరణ చేసి మంత్రోచ్చారణలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించడమైనది. దేవస్థానం వారు భక్తులకు ఉత్తర ద్వార దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.దేవస్థానం పరిసరాలు భక్తజనులతో నిండి నారాయణ మంత్రంతో మార్మోగాయి. ఈ కార్యక్రమాలలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, దేవస్థానం మాజీ ధర్మకర్తలు ఈతాప రాములు,అర్రూర్ వెంకటేశం, అర్చకులు, సిబ్బంది,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## మంత్రి పొన్నంకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు

**-ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** అసెంబ్లీ సమావేశాలలో భాగంగా మొదటి రోజు తెలంగాణ ఉద్యమకారుల అంశాన్ని లేవనెత్తిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు,బిజెపి శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి ఉద్యమకారుల ఫోరం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఉద్యమకారుల ఫోరం వలిగొండ మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఉద్యమకారులకు ఇంటి స్థలం తో పాటు 25 వేల పింఛన్ ను గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## దేవరకొండ డిపో మేనేజర్ గా విజయకుమారి....



**దేవరకొండ టౌన్ డిసెంబర్ 30 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ గా విజయకుమారి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన తల్లాడ రమేష్ బాబు బదిలీ పై బండ్లగూడ కు వెళ్లారు. ఆయన స్థానం లో దిల్ సుఖ్ నగర్ డిపో లో అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేసిన విజయకుమారి పదోన్నతి పై దేవరకొండ డిపో మేనేజర్ గా వచ్చారు. ఆర్టీసీ డిపో అధికారులు, సిబ్బంది ఆమెకి స్వాగతం పలికారు

# ఘనంగా విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్.ఎఫ్.ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**పరిగి (క్రైమ్ మిర్రర్) :** విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పరిగి కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఎస్ఎఫ్ఐ ఆవిర్భావం సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం జెండా ఆవిష్కరణ చెయ్యడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాజు గౌడ్ మాట్లాడుతూ.. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) 1970 సంవత్సరంలోని కేరళలోని త్రివేంద్ర నగరంలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో, "అధ్యయనం -పోరాటం" నినాదంతో డిసెంబర్ 29,30,31 తేదీలలో 8 మంది తోటి ఏర్పడి నేడు దేశంలోనే 30 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భవించింది. నేడు దేశంలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ నాణ్యమైన, శాస్త్రీయమైన ఉచిత విద్య ప్రతి ఒక్కరికి అందాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు.. కానీ నేడు దేశంలో పరిపాలిస్తున్నటువంటి మతోన్మాద బిజెపి పార్టీ విద్యార్థులకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానం తీసుకొచ్చి అశాస్త్రీయమైన , చరిత్రని వక్రీకరించే విద్యను నేడు విద్యార్థులకు అందిస్తుందని మండిపడ్డారు.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన కూడా తాగుబోతులకి మంత్రిని కేటాయిస్తారు తప్ప విద్యాశాఖ కి మంత్రి లేకపోవడం చాలా సిగ్గుచేటు అని ప్రభుత్వాన్ని విమర్శించారు. తక్షణమే రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించి, పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేసి, సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు వరుణ్ శివ శంకర్, కలిమ్, చేరణ్, గణేష్, సుమీర్, రియాజ్, షాహిద్, తలహా, ప్రవీణ్,తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# పరమ పవిత్రం వైకుంఠ ఏకాదశి పర్వదినం... వైకుంఠ ద్వార దర్శనం... సర్వదా శుభదాయకం

**స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలి**

**పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, డిసెంబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మూసాపేట్ లోని స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం వారి కుటుంబ సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పండితులు వేదాశీర్వచనాలతో స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. సత్యం శ్రీరంగం ని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కారించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ముక్కోటి దేవతలతో కలిసి శ్రీ మహావిష్ణువు దర్శనమిచ్చే ఈ పర్వదినాన, భగవంతుడి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థిస్తూ, శ్రీమన్నారాయణుడి కృపతో మన రాష్ట్రం శాంతి, ఐక్యత, సమానత్వ మార్గంలో ముందుకు సాగాలని, ప్రజల జీవన స్థాయి మరింత మెరుగుపడాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ తూము శ్రీ హరి పటేల్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, తూము కొండల్ రావు, పాలక మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి తోడ్పడాలి

**గాయత్రి నగర్ సంక్షేమ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

**కూకట్ పల్లి, డిసెంబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** నూతన సంవత్సరం ప్రజలందరికీ ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలను తీసుకురావాలని సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని కోరుకుంటున్నట్లు టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. గాయత్రి నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సుంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2026 సంవత్సరం క్యాలెండర్ ను రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. కాలనీ సంక్షేమ సంఘాలు స్థానిక సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మొయినుద్దీన్, కనకరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

## అనన్య క్రియేషన్ నూతన సినిమాని ప్రాంభించిన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

**కూకట్ పల్లి, డిసెంబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి డివిజన్ గోపాల్ నగర్ లో అనన్య క్రియేషన్ నూతన సినిమాని భద్రం సి-కేర్ఫుల్ బ్రదర్ అనే నూతన సినిమా సూటింగ్ ని కూకట్పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సినిమా లో హీరోగా నటిస్తున జనసైనికుడు నరేష్ రాయల్ ని, దర్శకుడు జక్కన్నని, సినీ బృందాన్ని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల పై ఆశ పెట్టుకోకుండా అందరూ కలసి స్వయం ఉపాధిగా నిర్మించిన సందేశాభిముఖీ చిత్రాలను ప్రజలు ఆదరించాలని కోరుకుంటు, ఈ సినిమాలో జనసైనికుడు హీరో గా నరేష్ రాయల్ నటించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## డైరీ మనస్సాక్షికి ప్రతీక.. డైరీ రాయడమంటే మనల్ని మనం సరిచేసుకోవడామే

**ఎస్ ఈ ఏ సనాతన ఇంట్రెప్రెనేర్స్ అసోసియేషన్ 2026 నూతన డైరీని ఆవిష్కరించిన ఎస్ ఇ ఎ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, డిసెంబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** కొండాపూర్ లోని తెలంగాణ కాంట్రాక్టర్స్ కల్చరల్ క్లబ్ లో ఎస్ ఈ ఏ సనాతన ఇంట్రెప్రెనేర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి, ఎస్ ఈ ఏ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం, ప్రధాన కార్యదర్శి సి. శేషాచల శర్మ, ఎస్ ఈ ఏ ఫౌండర్ అమ్రీత్ ముళ్ళపూడి ముఖ్య అతిథులుగా హాజరై డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ జీవిత అనుభవాల నేస్తం డైరీ నిత్య జీవితంలో రోజు జరిగే కార్యకలాపాలు, గత అనుభవాలు, గడిచిన విషయాలు గుర్తు చేసుకోవడం, ముఖ్యమైన తేదీలు, ఆర్థిక లావాదేవీలు తదితర వాటికి డైరీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. డైరీలో రాసిన అంశాలను అప్పుడప్పుడు సమీక్షించుకుంటే మనం చేసిన తప్పుఒప్పులను సరిదిద్దుకోవచ్చు. వ్యక్తి వికాసానికి డైరీ ఎంతో దోహదపడుతుంది. మనలో అంతర్లీనంగా ఉండే సృజనను బయట పెట్టేందుకు దోహదపడుతుంది అన్నారు. జ్ఞాపకాలను పదిలం చేయడంలోనే కాదు. సమాచారం అందించడంలోనూ డైరీలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి అన్నారు. నూతన సంవత్సరంలో అందరూ మంచి విజయలు సాధించాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషలతో జీవితం అనందమయంగా గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సాయి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శరన్ కందాల, కార్యదర్శి ఆనంద్ శర్మ, ఉపాధ్యక్షుడు మనోహర్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, మహిళా విభాగం కార్యదర్శి అనురాధ, శరన్ కశ్యప్, జస్వంత్, శ్రీధర్, విశ్వనాథ్, పవన్, వేణు పెద్ద ఎత్తున %బాజూూ% అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కొడకంచిలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**ఆలయ కమిటీ చైర్మన్ రామోజీరావు ఆధ్వర్యంలో**

**శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ఆదినారాయణ స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు**



పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ కొడకంచి గ్రామ పరిధిలోని వెయ్యేళ్లా క్షేత్రంగా ప్రఖ్యాతి పొందిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ఆదినారాయణ స్వామి వారి క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అర్చకులు ఉత్తర ద్వారా పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ యొక్క ఆలయంలో బంగారు బల్లి, వెండిబల్లి కంచికి వెళ్లకున్న కొడకంచికి వెళ్లాలని నానుడి ఇక్కడ ఉంది. ఆలయ అర్చకులు నారాయణ చారి మాట్లాడుతూ.. సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించబోయే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశిని వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సు రాశిలో ప్రవేశించిన తర్వాత మకర సంక్రమణం వరకు ఉండే మధ్య కాలంలో ముక్కోటి ఏకాదశి లేదా వైకుంఠ ఏకాదశి వస్తుందని తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ రామోజీరావు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయం కిక్కిరిసిందని చెప్పారు. ఈ యొక్క ఆలయ ప్రత్యేక పూజలలో ప్రజా ప్రతినిధులు, నాయకులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫేర్ లో ఆకట్టుకుంటున్న ప్రాజెక్టు

**మ్యాన్ హెహెల్ ప్రమాద నివారణ పై ప్రాజెక్టు తయారీ**

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ఈనెల 30,31 తేదీలలో హుజూర్నగర్ లో జరుగుతున్న జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో మండల పరిధిలోని పెదనెమిల ఉన్నత పాఠశాల విద్యార్థులు చేసిన ప్రయోగం ఆకట్టుకుంటుంది. వర్షాకాలంలో హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో అధిక నీటి ప్రవాహం కారణంగా డ్రైనేజీ కాలువలలో పీడనం పెరిగి మ్యాన్ హెహెల్ మూతలు ఎగిరి పడి అధిక నీటి ప్రవాహంలో మ్యాన్ హెహెల్ కనపడక దేశవ్యాప్తంగా చాలా మంది ప్రజలు చనిపోతున్నారు. ఈ ప్రమాదాలను నివారించడానికి ఈ ప్రాజెక్టు ఉద్దేశ్యం అని గైడ్ టీచర్ హరికృష్ణ తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టును విద్యాశాఖాధికారి అశోక్ విద్యార్థి కేశవర్ధన్ ను మరియు గైడ్ టీచర్ కె.హరికృష్ణ ను అభినందించారు.




## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

**౦- స్వాగతం పలికిన గుడి చైర్మన్ మారగోని**

**౦- వైకుంఠ ఏకాదశి సందర్భంగా....**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల లోని కనకదుర్గ అమ్మవారిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొని హైదరాబాద్ నుండి నకిరేకల్ కు వెళ్తున్న ఎమ్మెల్యేకు ముందుగా గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నాయకులు పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, కాటం వెంకటేశం, పాటి మాధవరెడ్డి, ఎద్దులపురి కృష్ణ, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, కుక్కల మోహన్, బొబ్బల రామ్ రెడ్డి, జిట్టా చంద్రకాంత్, రెముడాల లింగస్వామి, జగిని భిక్షం రెడ్డి, రెముడాల మధు, దేశపాక రాజేష్, ఇబ్రహీం, చెరుకుపల్లి శ్రీశైలం, చోల్లేటి శ్రీకాంత్, పోషబోయిన నరసింహ, కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి, పాల చినస్వామి, కోనేటి ఎల్లయ్య, సిల్వర్ శేఖర్, ఏనుగు అంజిరెడ్డి, రావుల విజయభాస్కర్ రెడ్డి, గంగాపురం గణేష్, డైరెక్టర్లు గంజి వెంకటేశం, రుద్రారపు లింగస్వామి, అర్చకులు దుర్గేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎత్తైన ఏడు శిఖరాలను అధిరోహించి ప్రపంచ రికార్డులు సాధించిన తెలుగు తేజం

**కూకట్ పల్లి, డిసెంబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** అతి చిన్న వయసులో ఏడు ఖండాల్లో ఏడు ఎత్తైన శిఖరాలు అధిరోహించడమే కాకుండా ప్రపంచంలోని 20కి పైగా పర్వతాలు అధిరోహించి నాలుగు ప్రపంచ రికార్డులు సాధించి న విశ్వనాధుని మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 ఏళ్లు కు విశ్వనాథ్ ఇంత పేరు ప్రఖ్యాతలు తేవడం రాష్ట్రపతి చేత పురస్కారం అందుకుని, దేశంలోనే అతి చిన్న వయసులో ఇన్ని రికార్డులు సాధించన వ్యక్తి మన కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందడం మనకు గర్వ కారణం అని అన్నారు. తల్లితండ్రులు కూడా పిల్లల్లో ఉన్న ప్రతిభ నుగుర్తించి వారిని ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు. పిల్లలు తమ అనుకున్న లక్ష్యానికి చేరుకోవడానికి తల్లిదండ్రులు ప్రోత్సాహం కూడా ఎంతో ముఖ్యమని, అలాగే ఈ మధ్యకాలంలో కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన ఎంతోమంది పిల్లలు క్రీడల్లో రాణించి ప్రపంచ స్థాయిలో విజేతలుగా నిలవడం ఎంతో సంతోషించ తగ్గవిషయం అని అన్నారు. తాము ఎంచుకున్న రంగాల్లో పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి కృషి చేస్తే ఫలితం ఖచ్చితంగా ఉంటుందని, ఇందుకు నిదర్శనమే విశ్వనాథ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, ముద్దం నరసింహ యాదవ్, దారం సతీష్ గుప్తా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

**క్రైమ్ మిర్రర్, మాడుగులపల్లి ప్రతినిధి:** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలంలోని సెంటర్ లో మంగళవారం ఎస్ఐ ఎస్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణయ్య మాట్లాడుతూ.. ఎస్పి శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు, మిర్యాలగూడ రూరల్ సీఐ ఉత్తర్వుల ప్రకారం మండల కేంద్రంలోని ఆటో యూనియన్ డ్రైవర్లతో అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ వాహనాలను నడిపే ఆటో డ్రైవర్లు మద్యం సేవించరాదని, సెల్ ఫోన్ తో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ప్రతి వాహనాలకు రికార్డులు సక్రమంగా ఉండాలని, ఇన్సూరెన్స్ విధిగా చేయించాలని, ఆటో లలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, మోటార్ వెహికల్ ఆక్ట్ రూల్స్ ప్రకారం విధులు సక్రమంగా పాటించాలని, ఆటో డ్రైవర్స్ యూనిఫారం ధరించాలని తదితర అంశాలపై డ్రైవర్స్ కు ఎస్ఐ కృష్ణయ్య సూచించారు.



# ఘనంగా ఎన్ ఆర్ ఎస్ ఐ ఐ టి – మెడికల్ అకాడమీ మూడవ వార్షికోత్సవ వేడుకలు

**కోదాడ, డిసెంబర్ 30( క్రైమ్ మిర్రర్):** విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి.పట్టణ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఎన్ ఆర్ ఎస్ అకాడమీ. అకాడమీ తరుపున స్కూల్ స్థాపించడం అభినందనీయం.ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు ఇంటర్మీడియట్ కోర్సు కీలకమని, ఆ సమయంలో విద్యార్థులు పట్టుదలతో చదివి ర్యాంకులు సాధించి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సీ బీ ఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వీ.లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఆర్ ఎస్ వీ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఎన్ ఆర్ ఎస్ ఐ ఐ టీ %డ% మెడికల్ అకాడమీ 3వ వార్షికోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కోదాడ వంటి పట్టణ ప్రాంతాలలో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్య అందించి, వారిని జాతీయ స్థాయి ర్యాంకర్లుగా తయారుచేస్తున్న ఎన్ ఆర్ ఎస్ అకాడమీ కృషి అభినందనీయమన్నారు. ప్రతిభ ఉన్నప్పటికీ రూరల్ ప్రాంత విద్యార్థులు సరైన ఫౌండేషన్, కమ్యూనికేషన్ స్కిల్స్ లేక ఇంటర్మీడియట్ లో రాణించలేక పోతున్నారన్నారు. దీనిని అధిగమించేందుకు వచ్చే విద్యా సంవత్సరంలో ఎన్ ఆర్ ఎస్ ఫౌండేషన్ స్కూల్ స్థాపించడం హర్షణీయమన్నారు. 8వ తరగతి నుండి ఐఐటీ, నీట్ లకు ఫౌండేషన్ క్లాసులు నిర్వహించి విద్యార్థులను జాతీయ స్థాయి ర్యాంకర్లుగా మార్చేందుకు, వారు జీవితం లో ఉన్నత స్థాయిలో రాణించేందుకు చేస్తున్న ఈ ప్రయత్నం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు తాము చదువున్న విద్యా సంస్థ కు అతిథిగా వెళ్ళడం గొప్ప విషయమని, దానిని విద్యార్థులు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అకాడమీ చైర్మన్




వడ్డే రాజేష్ చౌదరి మాట్లాడుతూ తమ సంస్థ ఆవిర్భావం, దానికి గల కారణాలు, సంస్థ లక్ష్యాల గురించి వివరించారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన తాను సరైన ఫౌండేషన్ లేక పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు ఈ అకాడమీ ఏర్పాటు చేశామని, అదే విధంగా స్కూల్ ను స్తాపిస్తున్నట్లు తెలిపారు. తమ లక్ష్యాలు సాధించేందుకు తమకు సహకరిస్తున్న విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు, లెక్చరర్లకు, సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతనంగా స్థాపించే ఎన్ ఆర్ ఎస్ స్కూల్ లోగో లను లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అకాడమీ అడ్వైజరీ చైర్మన్ రవిశంకర్ రెడ్డి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, అకాడమీ కరస్పాండెంట్ వేణుగోపాల్ రావు,అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ (జీ వీ), వైస్ ప్రిన్సిపాల్ పీ . నాగేశ్వర రావు(పీ ఎన్ ఆర్), ఏ వో లు మౌనిక, పీ ఆర్ వో మల్లికార్జున్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగనివ్వను : మంత్రి పొంగులేటి శ్రీ నివాసరెడ్డి

**హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్)** తెలంగాణలో గతంలో ఇచ్చిన మీడియా అక్రెడిటేషన్ కార్డుల కంటే అధికంగానే ఇస్తామని, నిజమైన జర్నలిస్టులకు తమ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అన్యాయం జరగనివ్వబోమని రాష్ట్ర సమాచార, పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అక్రిడిటేషన్ల జీవో 252 విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఏదైనా పొరపాట్లు ఉంటే త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో సమావేశమై సవరిస్తామని అన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ(టీజేఏ జేఏసీ) నాయకులు మంత్రి పొంగులేటిని కలిసి జీవో 252 సవరణతో పాటు జర్నలిస్టుల ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అతి త్వరలో అన్ని జర్నలిస్టు సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని మరో జీవో తెస్తామని అన్నారు. డెస్క్ లో పనిచేసే వారికి, ఫీల్డ్ లో పనిచేసే జర్నలిస్టులకు అనేక సంక్షేమ పథకాలను అంచెలంచెలుగా అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సమాచార పౌరసంబధాల శాఖ స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక లకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 252 మార్గదర్శకాలలోని అభ్యంతరాలను నోటిఫికేషన్‌కు ముందు సవరించాలని, చిన్న పత్రికలు, కేబుల్ ఛానెళ్లతో పాటు ఎంపానల్మెంట్ కాకుండా ఉన్న ఇతర పత్రికలకు సంబంధించిన ప్రతి జర్నలిస్టుకు వారి సీనియారిటీని పరిగణనలోకి తీసుకొని అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని వారు కోరారు. రెండు కార్డుల వ్యవస్థకు బదులుగా, డెస్క్ జర్నలిస్టులకు కూడా జర్నలిస్టుల మాదిరిగానే ఒకే అక్రిడిటేషన్ కార్డు వ్యవస్థను కొనసాగించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు అయిందని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు 15 సంవత్సరాల సీనియారిటీ నిబంధన అసంబద్ధమని, ఈ నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలని, ఇందుకు కోసం వెంటనే ఆయా విభాగాలకు అధికారిక ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు బీమా సౌకర్యం కల్పించాలని, 60 సంవత్సరాలు నిండిన జర్నలిస్టులందరికీ పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని, జర్నలిస్టులకు దేశవ్యాప్తంగా రైల్వే ఫ్రీ పాసులు కల్పించాలని, అదేవిధంగా జర్నలిస్టుల వాహనాలకు టోల్ గేట్ ఫీజు నుంచి మినహాయింపు సదుపాయం కల్పించాలని వారు మంత్రిని కోరారు.





## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రాచీన శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 30(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లాదసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రాచీన శివాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి సర్పంచిగా ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి గెలుపొందిన తర్వాత మొదటిసారిగా శివాలయం ని దర్శించుకున్న సందర్భంగా ఆలయ అర్చకులు రాజమౌళి ఉప్పల లింగస్వామిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి సాయినాథ్ గౌడ్,క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునుగంటి రాజు గౌడ్, పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలి

**సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 30(క్రైమ్ మిర్రర్) :** 2026 నూతన సంవత్సర వేడుకల పేరుతో రోడ్లపై హంగామా సృష్టిస్తూ, అతిగా హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని నారాయణపురం ఎస్ఐ జగన్ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కొత్త సంవత్సరాన్ని స్వాగతించడం ఓ వేడుకగా ఉండాలని, వేధింపులకు హింసకు కారణం కారాదని తెలిపారు. శాంతి భద్రతలు కాపాడడంలో రాజీ ఉండదన్నారు. మత్తులో రోడ్లపై వేగంగా, ఇష్టారాజ్యాంగా వాహానాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదన్నారు. పోలీసులు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అప్రమత్తమై పక్కా కార్యాచరణతో రంగంలోనికి దిగుతున్నారని తెలిపారు . నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై జగన్ హెచ్చరించారు. ఎక్కడకూడా పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమములు నిర్వహించరాదన్నారు. ఫామ్ హౌస్, గేటెడ్ కమ్యూనిటీలలో అనుమతిలేకుండా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు. పరిమితి మించి డీజే సౌండ్ వాడరాదని,ప్రజలను భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్, ఆర్.కె స్త్రా సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మొతాదులో గల సౌండ్ సిస్టమ్ డి.జె వంటి ఏర్పాట్లు నిషేధించడం జరిగిందన్నారు. ఎందుకంటే కొన్ని ప్రదేశాలలో వృద్ధులు లేదా అనారోగ్యంతో బాదపడుతున్నవారికి, గుండె జబ్బులు ఉన్నవారి ప్రాణాలకు వాటి ముప్పువాటిల్లే అవకాశం ఉందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలలో నూతన సంవత్సర వేడుకలను ఎక్కువ నిర్వహించే అవకాశం ఉంటుందని కావున ఈ వేడుకల సందర్భంగా ప్రతీ వాహనాదారుడు తూ.చ తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా జాతీయ రహదారులపై, ప్రధాన కూడలిల వద్ద పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోనున్నారని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు,నిబంధనలు అమలు తీరును మరింత పటిష్టంగా అమలు పరుస్తున్నట్లు తెలిపారు . ప్రధాన జంక్షన్లలో డ్రంకన్ డ్రైవ్, రోడ్లపై పోలీస్ గస్తీ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలలో సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి వాహానాల తనిఖీలు చేపట్టనున్నట్లు ఎస్ఐ తెలిపారు.